

# “బంగళాలో సందడి” ★

రచన:
“సీకో”

ప్రతీ ఆదివారం నా కొక గండం. ఈరోజు ఎలా కాలక్షేపంచెయ్యాలో ఏమీ తోచ కుండావుంది. పుస్తకాలు ఎంత చదువుతాను. ఎక్కువ చదివినందువల్ల దాని ప్రతిఫలం ఇవాళ రేపు కొంచెం అమితంగానే కనిపిస్తున్నాది. ఏది ఎలావున్నా ఒక పుస్తకం మళ్ళీ దగ్గిరపడేసుకొని కూర్చున్నా నావాలుకుర్చీలో.

తన పనులన్నీ ముగించుకొని మా శ్రీమతి కూడా ఏదో ఒక పత్రిక పట్టుకొని నాదగ్గరే కూర్చుంది. ఇంతలో “రామారావుగారూ!” అని పిలుపువచ్చింది వీధిలోంచి. ఈ అపరాన్నంవేళ నాతో ఎవరికి పని ఉందిస్మా అనుకుంటూ వీధిలో కొచ్చాను. ఎవరో భార్యా భర్తలు కాబోలు. “ఏమండీ ఎవరు కావాలి? రండి రండి అని వీధితలుపు బార్లా తెరచేను.

“రామారావుగారు మీరేనా?” అని మళ్ళీ ఆ వ్యక్తి అడిగేడు. అవునన్నట్లు తలవూపేను.

“నన్ను పాత్రో పంపించాడు. పాత్రోకు మీకు చాలా స్నేహమట. ఇప్పుడు తనకేదో అర్జంటుపని ఉన్నదని నన్ను పంపించాడు. నేను పోస్టాఫీసులో కొత్తగా చేరేను. మేము వచ్చిన పనేమిటంటే ‘వచ్చే ఆదివారం అందరం కలిసి ఒక ఎక్స్కర్షన్ బయలుదేరుదామనుకుంటున్నాము. అందులో మీ దంపతులు కూడా పాల్గొంటే బాగుంటుందని వచ్చేము.”

“ఇంతకీ ఎవరెవరు వెల్తున్నారు. ఎక్కడికి వెళ్తారు?”

“మందిలావయితే మతంకి చేటు. అందునుంచి వీలయినంత తక్కువమంది బయలుదేరుదామనుకుంటున్నాము. అంతా కలిపి పదిమంది. పాత్రోలు యిద్దరు, మేమిద్దరం, మీరిద్దరు. కృష్ణమూర్తి ఆయన శ్రీమతి తరువాత రంగారావు ఆయన శ్రీమతి అందరం కలిసి అయిదు కుటుంబాలు. పిల్లాజెల్లా లేనివారు బాదరాబందీ లేనివారు అయితే ఒక మోస్తరుగా వుంటుంది.”

“బాగానేవుంది కాని మాఆవిడవ్యూస్ ఏలా వుందో కనుక్కోకుండా ఏం చెప్పగలను”

“ఫరవాలేదు! మాకు రేపుక్లబ్బులో చెప్పిస్తే సరి” అని అంటూ ఆయనా ఆతని శ్రీమతి ఎవరిస్నేహితులదగ్గర వాళ్ళు సెలవు పుచ్చుకొని బయలుదేరారు.

వాళ్ళు వెళ్లిపోయింతర్వాత మా సీత “ఏమండీ! ఎక్కడో లలితగిరి అట వెళ్దామా? బౌద్ధమతానికి సంబంధించినవేవో ఉన్నాయట చూద్దాం!”

“సరేకానీ మనిషికి ఏం లేదన్నా అయిదేసి రూపాయలేనా పడుతుంది ఖర్చు.”

“ఎన్ని ఖర్చులో ఇదొకటి. మళ్ళీ ఎవరు పిలుస్తారండీ! ఇలాంటి ఛాన్సు ఒదులుకో కూడదు. ఏమైనా బయలుదేరుదాం.”

“సరే నీ యిష్టం!”

* * *

శుక్రవారంనాడు పాత్రోవచ్చి 8 రూపాయలుపట్టుకెళ్లేడు. వెళ్లేముందు నాడ్యూటీలు నాకు ఒప్పచెప్పేడు. నేను మాశ్రీమతి వంట, వడ్డన ఇన్చార్జి. డ్రైవరు ఎవడో ఒకడు వస్తాడట. వాడే ఒండుతాడట. తతిమ్మాప్రోగ్రాంలన్నీ పాత్రోలు వస్తుసేకరణ. కృష్ణమూర్తి & కోలు విడిది ఎరేంజుమెంట్లు. పోస్టలు ఉద్యోగి ఆయన శ్రీమతి తిరుగు ప్రయాణం మేనేజిమెంట్లు. రంగారావు ఎండుకోలు తతిమ్మా ఎరేంజిమెంట్లు.

అయితే మేము పొద్దున్న భోజనంచేసేసి 12 గంటలకల్లా రెడీగావుంటే పైలట్కారు సామాన్లతోసహా మా యింటికి వస్తుంది. వెంటనే ఆలస్యం చెయ్యకుండా బయలుదేరిపోయి అక్కడ వంట ప్రారంభించడం.

మిగతా వారందరూ రెండు గంటలకు బయలుదేరి రెండుకార్లలో వస్తారు. అందరం కలిసి వెళ్తే బాగుండును. కానీ ప్రోగ్రాం ఒకసారి అయిపోయిం తర్వాత మార్చడం బాగుండదు అన్నాడు.

* * *

ఆదివారం రానేవచ్చింది. ఇంతలో పానకంలో పుడకలాగ మా బావమరిది వచ్చాడు. కళ్లు లోతుకి వెళిపోయి మొహమంతా అవకాయ డొక్కలాగ ఉంది. ఏమిటి సంగతంటే 12 గంటల బండికి శంబల్పూరు వెళ్ళాలట ఏదో అర్జెంటు ఆఫీసుపనిమీద వచ్చేడట. ఇంతకీ ఆదివారం ఆఫీసేమిటంటే ఏదోలెద్దూ. అనిసి పెరట్లోకి వెళ్ళేడు నీళ్ళుపోసుకోడానికి.

సీత పొయ్యరాజేసి వంటవండి, వేడివేడి అన్నం వడ్డించుతూవుండగా బొయ్మంటూ కారు ఇంటిముందు ఆగింది. మాకు కావలసినవి పట్టుకుని రెడీగావున్నాంకాబట్టి వెంటనే వంటిల్లు తాళంవేసుకొని బయలుదేరా,

అదొక నరికొత్త డాడ్జివేను చాలాబాగుంది. లోపల డ్రైవరు శ్రీమతికూడా కూర్చొంది. సరదా అంటే అలా ఉండాలనుకున్నాం.

సీత, నేనూ, డ్రైవరూ, వాడి పెళ్ళాం రంగారావు వంటవాడు ఆ బండిలో కూర్చున్నాం తోవలో కర్రలూ కొనుక్కొని తీసుకు పొమ్మన్నాడు వస్తుసేకరణ యిన్‌చార్జి.

బండీ కటకం వదిలేటప్పటికి 1-30 అయింది. ఆ లలిత గిరి ఎక్కడో అక్కడ ఏమిటి చూడదలచుకున్నామో నాకు ఏమీ తెలీదు. బండిలో మాత్రం కూనిరాగాలు, బాతాఖానీలు, అరుపులతో చాలా మజాగా వుంది. ఆ బండిలో వున్న అయిదుగురం ఒక్కజాతి, ఒక్కమతం ఒక్క యీడువాళ్లం అయిపోయేం. అందరంకూడా పన్నెండేళ్ల పసిపాపలం డ్రైవరుమాత్రం వాడి వయస్సెంతవున్నా 18 యేళ్లకుపైవాడు. వాడు ఉండీ ఉడిగీ ఏదో మాట అంటూ వుంటే మే మందరం పగలబడి నవ్వడం.

ఇలా వెళ్తూవెళ్తూ మహానది దాటాం. జగత్‌పూరులో వేన్‌ని ఆపి కిల్లీలు సిగరెట్లు కొనుక్కుని మళ్లీ బండీలో కూర్చున్నాం. డ్రైవరు సెల్ఫు నొక్కేడు బండీ స్టార్టుచేద్దామని. కిర్ కిర్ మంటుంది కాని స్టార్టు అవదు. మళ్ళీ ప్రయత్నంచేసాడు. సీటులోంచి దిగి ఇంజన్ బోనెట్ యెత్తేడు. అది చూసాడు, ఇది చూసాడు. ఏమిటవుతుందో ఒక చిన్న ఆందోళన బయలుదేరింది.

ఏం ఫరవాలేదు. బండీ కొంచెం తోసెస్తే సరి అని మమ్మల్ని దిగి తొయ్యమన్నాడు. అక్కడ పల్లంగా ఉన్నందువల్ల మేం ముగ్గురం తోసేసరికి ధారులెత్తుకొని ఇంజన్ స్టార్టు అయిపోయింది.

నరి మళ్ళ పాటలు, కేకలూ గోలా ఆరంభము. "నేను బతికున్నరోజుల్లో ఎప్పుడూ బండీలు ఆగేవికావు" అని డ్రైవరు అంటే "అరోజుల్లో డ్రైవర్ల అవసరంలేదు కాబట్టి నువ్వు బతికివుండగలిగేవు" అని వంటవాడు. "అప్పుడు వంటవాళ్లు బట్టలుకట్టుకునేవారు కారు" అని డ్రైవరు పెళ్ళాం. "ఛీ!" అని మా సీత. "లోకంలో ఏమిటి శాశ్వతం చెప్ప ఖారాకిల్లీ తప్పించి" అని నేను. "చుట్టల్లో వున్న చుట్టరికం కిల్లీలో లేదు" అని డ్రయివరు. ఇలాగ ఎవరికితోచిందివారు తమాషాగా కబుర్లుచెప్పుకుంటూ సాలేపూర్ చేరుకున్నాం.

అక్కడ డ్రయివరు దిగి లలితగిరి తోవ ఎటో కనుక్కున్నాడు. మళ్ళీవచ్చి బండి కదిలించాడు. సాలేపూర్‌నుంచి ఒక అయిదు మైళ్ళు వచ్చేం బండియింజను ఆగిపోయింది. రోడ్డంతా ఒడుదుడుకులుగా వుంది. మళ్ళీ బానెట్‌యెత్తి ఇది లాగి అది పీకి, అదిపెట్టి ఎదేదోచేసి కండెన్సరు పాడైపోయిందన్నాడు. అదేమిటో నాకు తెలీదు. ఇంజను కొంచెం చల్లబడితే మళ్ళీ బయలుదేరుదామన్నాడు. అప్పటికే మూడు గంటలయింది. నాకు ఆకలి వేస్తున్నాది. కాఫీ దొరక్కపోతే పీడాపోయింది కానీ టీ అయినా దొరకదు. సీత, డ్రయివరు పెళ్ళాం ఏదో కూడించుకొని మెల్లిగా హంస నడకల్తో దిగి దగ్గరగావున్న తోటల్లోకి వెళ్లి పోయేరు.

మళ్ళీ ఇంజను స్టార్టుఅయింది. అన్‌పాల్ వచ్చేటప్పటికి సాయంత్రం నాలుగున్నర అయింది. మరి ఆకలి తట్టుకోలేక మెల్లిగా గోనెనంచీ మూతివిప్పేం. మీదనే మంచి వాననవేస్తున్న మామిడిపళ్ళు కనిపించాయి. అయిదుపళ్ళుతీసి ఒక్కొక్కరం ఒక్కొక్కటి తిన్నాం. బండీ కాలువరోడ్డుమీద తాపీగా వెల్తున్నాది. ఇటు బురదనేల ఆటు చాలా పల్లంలోవున్న పొలాలు. మా బండీ తప్పించి ఆ రోడ్డుమీద మరి ఒక్కమనిషైనా నిల్చేడానికి తోవలేదు.

మా వెనకనే వాళ్లు వస్తున్న జీపూకారూ వచ్చాయి. వాళ్ళు మమ్మల్ని ఎందుకింత ఆలస్యం అయిందని అడుగుతే తోవలో జరుగుతున్న సంగతులన్నీ చెప్పేము.

"అంతేనా లేకపోతే సామాన్లు వంటవాడికప్పగించి దంపతులు వనవిహారానికి బయలుదేరారా?" అని పాత్రో. నాకు ఒళ్ళుమండింది వాడిమాటలు వింటే.

"అందుకేబాబూ! రెండు గంటలకి జీపుల్లో బయలుదేరి గంటలో చేరవలసిన ఈ ఊరికి అయిదు గంటలకు చేరుకున్నారు" అని వంటవాడన్నాడు. మే మందరం ఒకపార్టీ అయిపోయాం కాబట్టి.

ఇలా తాపీగా సాయంత్రం ఆరున్నరకల్లా లలితగిరికి వెళ్లవలసిన జంక్షన్ చేరుకున్నాం. రాత్రి అవడానికి అట్టేసేపు లేదు. చీకట్లో ఏమిటి చూస్తాం. అందులోనూ మా డాడ్జి బండి అక్కడున్న వంతెనలో పట్టదు. బండీ ఆ వంతెనలో ఇరుక్కుంటే మరీ చికాకు. అందునుంచి లలితగిరిప్రోగ్రాం కేన్సిల్‌చేసేసి దగ్గర్లోనేవున్న గోపాలపూర్ ఇనస్పెక్షను బంగళా చేరుకున్నాం. అప్పటికి రాత్రి ఏడు గంటలయింది,

ఇనస్పెక్షను బంగళాదగ్గర్లోనే ఒక చిన్న పాక వున్నాది. దానిలో వేయించిన అటుకులు, ఎర్రటి టీ తప్పించి మరేమీ లేవు. నాలుగణాలు వేయించిన అటుకులు కొనుక్కొని చల్లగా నేనూ మా సీత తింటున్నాం డ్రయివరుపెళ్ళాంకూడా వచ్చింది. అవిడకు కూడా ఒక వాటా యిచ్చేం. కాని కొంచెం కొంగున కట్టుకుంది, వాళ్ల అయనగురించి. అటుకులు తిండం అయింది చెయ్యికడుక్కొని చక్కగా ఇంక పొయ్యి రాజవెయ్యి మన్నాం వంటవాడిని.

రంగారావు కారుకూడా వచ్చింది. దానిలో రంగారావు నౌకరొక డున్నాడు. వాడు పెట్రోమేక్సులైట్లు మూడూ వెలిగించేడు. బండిలో నుంచి తెచ్చుచున్న బాల్చీనీళ్ళు కాఫీకని పొయ్యిమీద పెట్టేడు. వంటవాడు కూరలు తరగడం ఆరంభించాడు.

డ్రైవరు నూతికెళ్లి ఒక శుభవార్త తెచ్చేడు నూతిలో నీళ్లు లేవని. చచ్చాంరా దేముడా! ముందు నీళ్లుపోసుకోకపోతే మనుష్యులంకాం. ఇన్‌స్పెక్షన్ బంగళా చౌకీదారు దగ్గర్లోనే నది ఉంది అక్కడినుంచి నీళ్ళు తెచ్చుకోవాలన్నాడు. బంగళాలోవున్న టబ్‌లు, బాల్చీలు ఒక పెద్దకుండా అన్నీ జీపులో వేసుకొని డ్రయివరు నీళ్లకు బయలుదేరాడు

కృష్ణమూర్తి చౌకీదారుసాయంతో బంగళా అంతా తుడిపించి తివాసీలు పరచాడు. వంట నంగతి దేముడెరుగు మెల్లిగా కారులో తెచ్చిన నీళ్లలో ఒక బాల్చీడునీళ్లు దొంగలాడి, బాత్‌రూములో చక్కగా మే మిద్దరం స్నానాలు ముగించాము.

మెల్లిగా తివాసిమీదకు చేరేటప్పటికి అప్పటికే పాత్రో, పోస్టలు ఉద్యోగి చదరంగంలో మునిగివున్నారు. శ్రీమతులందరూ సెట్టి బాడుకుంటున్నారు. రంగారావు వాడి శ్రీమతి ఏదో తీవ్రంగా వాదించుకుంటున్నారు. మా సీత పాటకు లంకించుకుంది. కృష్ణమూర్తి పెళ్ళాం వేడివేడికాఫీ చేత్తోపుచ్చుకొని కప్పులు సొసర్లు తెమ్మంటుంది రాజారావుని. కాఫీ మాట వినేటప్పటికి నాకు ప్రాణంలేచివచ్చింది. ఉత్తికాఫీయేనా ఇంకా యేమైనా సోలిడ్ ఉందా! అని నేనంటే సోలడులేదు కాని ఉప్మా తయారవుతున్నాది ముందు ఇది అవుతే తరవాత అది అన్నాది. ఎంత చల్లటికబురు.

"ఉప్మా వచ్చేసరికి నీ ఆట కట్టిస్తాను" అంటున్నాడు పాత్రో. పోస్టలుఉద్యోగి వాళ్ల శ్రీమతి వేపు చూసేడు. సాయం చెయ్యి

మన్నట్టు. చేతిలో గెట్లు అయిపోవడంనుంచి ఆవిడ చదరంగంబల్లదగ్గరచేరి ఆ గుర్రాన్ని ఇలా పడేయండి ఎందుకేనా మంచిది అంటున్నది. గుర్రాన్ని పడెయ్యడం ఏమిటో! దీని గోల ఒకటి. ఇంట్లో పాటలు వినలేకపోతుంటే ఇక్కడా పాటలేనా? "నువ్వూరుకుందూ" అని ఒకరకమైన దీనవదనంతో అంటే మీరూ నేనూ అలా ఒక్కసారి తిరిగివద్దాం పదండి అంది. చాలా మంచి సలహా. ఎక్కడికెళ్లాం! అంతా కొత్తచీకటి. సరే పద అన్నట్లు లేచా.

పగలంతా వనవిహారం చేసింది చాలక ఇప్పుడు గాలితిండానికి బయలుదేరారేమిటి" అన్నాది రంగారావు పెళ్ళాం. అలా విడవక నేనూ వస్తాననకూడదూ! నాకు కలిగిన అనుమానమే సీతకుకూడా కలిగింది. వెంటనే "నీకూ రావలసివుంటే రాకూడదూ! ఎందుకొచ్చిన సంజుడుబేరం ఇది" అన్నా! శ్రీమతి పాత్రోకూడా నేనూ రావచ్చా అన్నట్లు సీత పక్కచూసింది. "సరే నువ్వూ రా!" అంది మా సీత. ఇంతకీ పెళ్లికొడుకు కాశీకి వెళ్లినంతదూరం. బంగళాకీ రోడ్డుకి మధ్యనున్న కర్రవంతెనమీద మెల్లిగా చతికిలపడ్డాం ఆ చీకట్లో!

"చాలా రాత్రి అయిపోయింది" "ఎన్ని గంటలకు వంటలు తయారౌతాయి" "ఇవాళ మంచి మజాఅయినరోజు" "ఇంతకీ ఎవరి బుర్రో ఇది" అని నేను అనగానే అక్కడ ఎవరిదో బుర్రపడివున్నట్లు అందరూ నాపక్కకి చూసారు. ఇంతలో మీ "బుర్రే మీదగ్గర వున్నాది అన్న సంగతి మీ బుర్రకు పుట్టలేదు కాబోలు" అని సీత. "నీబుర్ర! ఈ ఎక్సర్షన్ ప్రోగ్రాం ఏ బుర్రలోంచి దిగుమతి అయింది అని నేనడుగుతుంట" "నా బుర్రలోంచే అని నేను చెప్పుతుంట" అని శ్రీమతి పాత్రో.

ఇంతలో రంగారావు పెద్దగొంతెత్తి "నా భార్య 12 ఏండ్ల ప్రాయపుది తెల్లగా మసిబొగ్గులా వున్నది, వలంగా కొంగలాగ వున్నది కన్పట్టుటలేదు దయవుంచి మీ కెవరికేనా కనిపిస్తే ఈ దిగువ చిరునామాకు తెలియచెయ్యండి" అని అరచేడు.

"హలో ఏమండీ! వాళ్ల శ్రీమతి మా అధీనములో వుంది పేరుచెప్పి తీసుకెళ్ళొచ్చు నని చెప్పండి" అని శ్రీమతి పాత్రో.

"పేరు బారసాలకి పెట్టలేదు సలక్షైయో రోజున పెట్టుకోడం మాకు ఆచారం" అని రంగారావు,

"బారసాల బాలసారా?" అని పొప్టలు ఉద్యోగి.

"మనకి వెలివేసి ఉప్మాఅంతా వాళ్లే తినేస్తారు" అని శ్రీమతి రంగారావు.

"మాకేం ఫరవాలేదు" అని సీత.

"నీకేమమ్మా మీ అయన డ్రైవరుకుకూడా అటుకులు పంపించాడట" అని శ్రీమతి పాత్రో "అవేళప్పుడు నువ్వువుంటే మీ ఆయనకు ఇంకెక్కడ దాచితీసుకొనివెళ్లేదానివో!"

"సరెసరె పదండి! పోదాం ఇంక. పోదామా ఇక పోదామా ఇండ్లకు ఇప్పుడు పోదామా" అని బాలలప్రోగ్రాం వల్లెవేసేసరికి అందరం బయలుదేరాం.

మళ్ళీ విడిదికి పెళ్లివారిలాగ చేరుకోడంతో కోలాహలం ఆరంభం.

పేకాట అందరంకలిసి ఆడదాం అనుకున్నాం. వెంటనే ఎత్తుడుముక్క ఆరంభం చేసాం. అదేం ఖర్మమో ముందుగా ఇస్పేటు ఆసు నాకు వచ్చింది. సరే ఒక్కొక్కటి చొప్పున 7 ముక్కలు పడగానే డైమనాసుతో రంగారావు యెత్తించాడునాకు. ఆసుతో ఎత్తించినవాడు కళవరు నాలుగాడేడు. అంతకంటే తగ్గుట ఇంటికి మంచిది, ఒంటికి మంచిది రెంటికీ మంచిది అని రంగారావు శ్రీమతి అతనికి మూడో చెయ్యిదగ్గర కూర్చొని అనేటప్పటికి కృష్ణారావు రెండువేసేడు. ఇంతకీ ఆవిడ దగ్గిర కళవరుఆసు ఉండడం నాకు కనిపించిపోయింది.

ఇలా ఒక ఆట తరువాత ఒకటి ఆడి అందులో బాతాకానీలు అందులో ఎత్తిపొడుపుమాటలు ఒకటేమిటి అంతా ఎవరి కొచ్చినవిద్యలు వాళ్లు చూపిస్తు మజా గా రాత్రి 10-30 కానిచ్చాం. కొందరికి నిద్ర మరి కొందరికి ఆకలి.

వంటవాడు విస్తళ్ళువేసేసరికి రాత్రి 11 గంటలయింది. అందరి ఓపికలూ చాలా వరకూ నన్నగిల్లేయి భోజనాల సమయంలో ప్రోగ్రాంఅంతా మళ్ళీ మార్చారు. ఆరోజు రాత్రి అక్కడే పడుకొని పొద్దున్నే బయలుదేరి ఆ మొక్కుబడిఅయిన లలితగిరి చూడ్డానికి ఆ తరువాత ఎవరిళ్లకువారు చేరుకోడానికి. కానీ రంగారావు సూపర్‌వైజరు. వాడు పొద్దున్న 7 గంటలకల్లా ఆఫీసులో ఉండాలట. అందునుంచి వాడు వాడి పెళ్ళాం, సౌఖు కృష్ణమూర్తి వాడిపెళ్ళాం భోజనాలవగానే బయలుదేరేరు తిరుగుప్రయాణం.

ఎక్స్‌కర్షన్అంతా నన్నగిల్లిపోయింది. ఒక మూల్నే నిద్రముంచుకొస్తున్నాది. ఆ బంగళాలో ఒకపెద్దగదిలో ఆడవాళ్లు రెండోగదిలో మగవాళ్ళు ఆ తివాసీలమీదే పడుకున్నాం. పెట్రోమేక్సులో కిరసనాయి లయిపోయింది కాబోలు ఒక్కసారిగా ఆరిపోయింది. వంటవాడు డ్రయివరు గిన్నెలు తోముతున్నారు రెండోలైటుతో. మూడోలైటు ఎప్పుడో ఆరిపోయింది. గదులన్నీ గాఢాంధకారం అయిపోయాయి.

ఈ సమయంలో ఎవరివాళ్లదగ్గర వాళ్ళు వుంటే ఎంత మజాగావుంటుంది. వంటవాడు దీపం ఆరిపోయింది మరో దీపం తెమ్మంటున్నాడు దీపంలేదు. ఎవరిమాన్నవారు గాఢ నిద్రలో ఉన్నట్లు ఉలకలేదు పలకలేదు. వాళ్ళు మెల్లిగా ఆ పొయ్యినించి వస్తున్న కాంతితో అక్కడివక్కడేసర్ది బంగళా ఆరుగు మీదికి వచ్చిన అలికిడి అయింది.

ఎవరివో పాదాలచప్పుడు, ఎవరది అని అడిగే ధైర్యం, సాహసంలాంటివిలేవు. మెల్లిగా నిద్రాదేవిఒడిలో వాలిపోయాను.

ఎంతరాత్రయిందో తెలీదు. కాని ఒక్కసారిగా మెళుకువవచ్చేసింది. మాసీతకాబోలు మెల్లిగావచ్చి నాదగ్గర పడుకుంది. డ్రయివరు దగ్గర తప్పించి మరెవరిదగ్గర కాంతి యిచ్చే సాధనాలులేవు. మెల్లిగా పేరుపెట్టి పిలుద్దామనుకున్నాను. కానీ మిగతావాళ్ళు మేల్కొనివుంటే మరేమైనా వుందా. ఏమైనా మాట్లాడకూడదు. ఆ సమయం అలాంటిది. మెల్లిగా చేత్తో మొహాన్ని నా పక్కకి తిప్పేను. ఇది సీతకాదు. ఇంకెవరో. పెదిమలు ఒక్కరవంత సన్నంగావున్నాయి. ఏమైనా అదోకరకమైన ఆనందం ఉద్భవించింది. వక్షోజాల స్పర్శ చేతికితగిలేటప్పటికి రూఢిగా నిర్ధారణ అయింది ఇది మాసీత కాదని. మరి ఎవరయితేమాత్రం పోల్చుకోలేరు. రాత్రి నా ప్రక్కన ఎవరు పడుక్కున్నారో చూడలేదు. పాత్రోకాబోలు! ఎవడైతేనేం. ఆ వాతావరణములోవుండే ఉడిగీ ఇలాంటి శబ్దాలు అధికం కావడంతో మరి ముందూ వెనకా ఆలోచించకుండా ఆనంద సముద్రంలో తేలియాడిపోయాం. తెల్లవారి లేచేసరికి వాళ్లగదిలో ఆడవాళ్లున్నారు. మా గదిలో మగవాళ్లం వున్నాం. దొంగాడికి తేలుకుట్టినవాటం అయిపోయింది మా వాలకం. ఎవరిమొఖం చూడడానికి సిగ్గు, భయం, చిన్నతనం కాని యీసంఘటన జ్ఞప్తికిరాగానే ఆనందం హాయి అయిపోయాయి.

★